క్లుప్తంగా

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి



శ్రీకృష్ణదేవరాయలుకు నివాళి అర్పిస్తున్న బలిజ సంఘం నాయకులు

ప్రొద్దుటూరు : శ్రీకృష్ణ దేవరాయల జయంతిని ఆదివారం ప్రొద్దుటూరు బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు గుమ్మ టమయ్య, అధ్యక్షుడు మంచి రాజా, కార్యదర్శి జయశంకర్, ఉపాధ్యక్షులు గంటశాల వెంకటేశ్వర్లు, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

350 మందికి వైద్య పరీక్షలు

ప్రొద్దుటూరు క్రైం : పట్టణంలోని శ్రీనివాసనగర్ బాలాజీ కల్యాణ మండపంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఇర్ఫాన్ బాషా ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు హోలిస్టిక్ హాస్పిటల్స్ సహకారంతో 350 మందికి పరీక్షలు చేశారు. 200 మందికి గుండె పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జి.రాజశేఖర్‌వర్మ, పి.జయలక్ష్మి, వి.వీరేంద్రారెడ్డి, నాగశేఖర్‌రెడ్డి, తదితరులు వైద్య సేవలందించారు. మందులతో పాటు బీపీ, షుగర్, ఈసీజీ, టూడీ ఏకో పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.

గుండె జబ్బులపై అవగాహన



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ హరిత

ప్రొద్దుటూరు క్రైం : ప్రతి ఒక్కరూ గుండె జబ్బులపై అవగాహన పెంచుకోవాలని డాక్టర్ పాతకోట శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. నెహ్రూ రోడ్డులోని లక్ష్యా కార్డియాక్, కంటి ఆస్పత్రిలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాతకోట శ్రీనాథ్‌రెడ్డి, డాక్టర్ హరిత మాట్లాడుతూ ప్రతినెలా మూడో ఆదివారం తమ ఆస్పత్రిలో ఉచిత కంటి, గుండె జబ్బుల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం నిర్వహించిన శిబిరంలో 73 మంది రోగులకు పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. 31 మంది కంటి పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

మాజీ సైనికునికి నివాళి



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ సైనికులు

ప్రొద్దుటూరు క్రైం : మాజీ సైనికుడు అబ్దుల్ రజాక్ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రొద్దుటూరు సైనిక సంక్షేమ సంఘం ప్రతినిధులు, మాజీ సైనికులు మృతుడి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సైనిక సంఘం అధ్యక్షుడు బాలవీరారెడ్డి మాట్లాడుతూ అబ్దుల్ రజాక్ కుటుంబానికి రావాల్సిన ఆర్థిక పరమైన ప్రయోజనాలను అందేలా చూస్తామని చెప్పారు. కార్యక్రమంలో సాంబశివారెడ్డి, హుస్సేన్‌వలి, ఓబులేసు, నాగేశ్వరుడు, రవిశంకర్ పాల్గొన్నారు.

రైస్‌మిల్లు ప్రారంభం

చాపాడు : మైదుకూరు - ప్రొద్దుటూరు జాతీయ రహదారిలోని నాగులపల్లె సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద నూతనంగా నిర్మించిన రైస్‌మిల్లును ఆదివారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు. అధునాతన విధానంలో నిర్మించిన రైస్‌మిల్లు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ యాజమాన్యానికి సూచించారు.

ఎమ్మెల్సీ పరామర్శ



బాలకృష్ణను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

పోరుమామిళ్ల : మండలంలోని టేకూరుపేట పంచాయతీ సూరిశిద్దుపల్లెకు చెందిన మాజీ సర్పంచ్ గొడ్లవీటి బాలకృష్ణ అనారోగ్యంతో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె. రమణారెడ్డి ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారి వెంట వైస్ ఎంపీపీ రాజశేఖర్, టేకూరుపేట సర్పంచ్ రమణారెడ్డి, ఉపసర్పంచ్ రామయ్య, పార్టీ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, బాలిరెడ్డి, సాయి నారాయణరెడ్డి పాల్గొన్నారు. అదే గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు రామయ్య క్యాన్సర్‌తో బాధ పడుతున్నట్లు తెలిసి అక్కడకు వెళ్లి పరామర్శించారు.

బి.మఠం దేవస్థానం అభివృద్ధి వైపు అడుగులు

బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుంది. ఇందులో భాగంగా గత రెండు నెలలుగా దేవస్థానం ఆదీనంలో ఉన్న పాత సత్రాలను తొలగించి వాటి స్థానంలో నూతనంగా గదుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టుతున్నారు. ఇప్పటికే పలు గదులు ఏర్పాటు చేశారు. మఠం పిట్‌పర్సన్ శంకర్ బాలాజీ దేవస్థానం అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో మఠం అభివృద్ధి పరుగులు తీస్తుంది. కానీ మఠం నిర్వాకులలో కొంతమందికి అది మింగుడు పడడంలేదు.

మఠం అభివృద్ధి చెందితే ఎక్కడ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందోనని కోర్టుల ద్వారా అడ్డు తగులుతున్నారు. పిట్‌పర్సన్‌కు మఠం పురవాసులు, ప్రజాప్రతినిధులు సహకారం అధికంగా ఉండడంతో ముందుకు సాగుతున్నారు. మఠంకు పిట్‌పర్సన్ స్థాయిని తగ్గించేలా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. కేవలం దేవస్థానంకు ఈఓ గానే ఉండాలని నిర్వాకులలో ఒక వర్గం వారు ప్రయత్నిస్తున్నారు. వారి ప్రయత్నాలు ఫలించినా మఠం అభివృద్ధి ఆపేది ఉండదని పిట్‌పర్సన్ పేర్కొంటున్నారు. ఇంకా అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు.



దేవస్థానం దక్షణ భాగంలో పాత సత్రాల స్థానంలో నూతన గదుల నిర్మాణం

మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

పోస్టర్లు కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే పుట్టా

చాపాడు : ఈనెల 26 27 తేదీలలో మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని అల్లాడి పల్లి గ్రామంలో వెలసిన శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం సన్నిధిలో మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను ఆదివారం రాత్రి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలతో పాటు ఈ నెల 19 నుంచి జరుపనున్న బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని ఎమ్మెల్యే ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వీరనారాయణ, ఆలయ ఈవో శ్రీనివాసులు, కేసీ కెనాల్ పిసి వైస్ చైర్మన్ గురువిరెడ్డి, మాజీ సింగిల్ విండో వేమారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

18న బీసీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

ఖాజీపేట : బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి 18వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ వెంటకరమణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూకు వచ్చే వారు ఆధార్, దరఖాస్తు ఫాం, రేషన్ కార్డు, కులం సర్టిఫికెట్, విద్యార్హత సర్టిఫికెట్లు ఒరిజినల్ తో పాటు, రెండు సెట్ల జిరాక్స్ కాపీలు తీసుకు రావాలన్నారు. ఓసీలు అయితే ఈ డబ్ల్యూఎస్ నమోదు చేయించుకోవాలన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పీసీ నంబర్లు లేకుండా నడిపితే చర్యలు

ప్రొద్దుటూరు డీఎస్పీ భావన



మాట్లాడుతున్న డీఎస్పీ భావన

ప్రొద్దుటూరు క్రైం : పీసీ నంబర్లు లేకుండా ఆటో నడిపితే చర్యలు తీసుకుంటామని ప్రొద్దుటూరు డీఎస్పీ భావన పేర్కొన్నారు. స్థానిక ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఆటో డ్రైవర్లతో ఆదివారం జరిగిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. పరిమితికి మంచి ప్రయాణికులను ఆటోలో తీసుకెళ్లరాదని, ఇయర్ ఫోన్స్ పెట్టుకొని డ్రైవింగ్ చేయరాదని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుంటే కేసులు నమోదు చేస్తామని, పతి ఒక్కరూ యూనిఫాం తప్పక ధరించాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ సీఐ దేవకిరణ్ మాట్లాడుతూ మైనర్లు ఆటోలు నడిపితే యజమానులపై కేసు నమోదు చేస్తామన్నారు. అనుమానాస్పద వ్యక్తులు ఆటో ఎక్కితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మహిళలపట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ భాస్కర్, సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు వైద్య పరీక్షలు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలోని స్త్రీ శక్తి భవన్‌లో తెలుగు జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో సీవీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు సహకారంతో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, డీఎస్పీ భావనలు ప్రారంభించారు. జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండారెడ్డి, సీవీ.సురేష్, సీవి.జయలక్ష్మి, జర్నలిస్టులు పాల్గొన్నారు.

అల్లాడుపల్లె ఈఓకు సన్మానం



ఈఓను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

చాపాడు : మండలంలోని అల్లాడుపల్లె శ్రీవీరభద్రస్వామి సన్నిధిలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం ఆలయ ఈఓ శ్రీనివాసులును ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. మహాశివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని, దీని కోసం తమవంతుగా ఆర్యవైశ్య సంఘం సహకారం అందిస్తుందని ఆర్యవైశ్య సంఘం నాయకులు దొంతు సుబ్రమణ్యం తెలిపారు.

మహిళలకు చీరల పంపిణీ



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న నాగేంద్రారెడ్డి

ప్రొద్దుటూరు రూరల్ : మండలంలోని కల్లూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు వల్లూరు నాగేంద్రారెడ్డి తల్లి జ్ఞాపకార్థం ఆదివారం 200 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 ఏళ్లగాగే సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్ రెడ్డి, సర్పంచ్ శివలక్ష్మి, మల్లీశ్వరి, భరత్‌రెడ్డి పాల్గొన్నారు.

యూరియా కొరత పేరుతో దోపిడీ

వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి రాఘవరెడ్డి



ఖాజీపేట : రైతులకు అందుబాటులో ఉండాల్సిన యూరియా కొరతతో అవస్థలు తప్పడం లేదు. దుకాణదారులు యూరియా కొరత పేరుతో రైతులను దోచుకుంటున్నారని, ఈ దోపిడీని ఆపాలని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పీవీ రాఘవరెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.

రైతులకు రూ. 280కి యూరియా అమ్మాల్సి ఉండగా రూ. 350తో విక్రయిస్తూ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. యూరియా కొరతను దృష్టిలో ఉంచుకుని కాంప్లెక్స్ ఎరువులు అదనంగా కొంటేనే యూరియా ఇస్తామని రైతులను బెదిరించి బలవంతంగా అంటకడుతున్నారన్నారు. ఇది చాలా అన్యాయం అన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో యూరియాను అమ్మితే రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అధికారులు ఆ దిశంగా ఆలోచన చేయడం లేదన్నారు. దీంతో రైతు భరోసా కేంద్రాలు కేవలం అలంకార ప్రాయంగా మారిపోయాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు యూరియా అందుబాటులో ఉంచి, అధిక ధరల దోపిడీ నుంచి కాపాడాలన్నారు.

వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే



వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తదితరులు

బ్రహ్మంగారిమఠం : బి.మఠం బాలికల ఉన్నత పాఠశాలలో సోషియల్ టీచర్ లెక్కల కొండారెడ్డి మూడవ కుమార్తె సుస్మిత వివాహం ఆదివారం మైదుకూరులో జరిగింది. ఈ వేడుకకు మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, బి.మఠం జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతి నిధులు పాల్గొని వధూవరులను ఆశ్వీరదించారు.

ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం



మాట్లాడుతున్న ఎంఏ.గఫూర్

కడప వైఎస్ఆర్ సర్కిల్: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ.గఫూర్ తెలిపారు స్థానిక రామకృష్ణ నగర్‌లో సీపీఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకోసం రానున్న రోజుల్లో పోరాటాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుచేస్తామని విభజన హామీలో పేర్కొని ఇప్పుడు విస్మరించడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలు కోసం ఉద్యమ బాట పడతామన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, రామ్మోహన్, మనోహర్, శివకుమార్, అన్వేష్, సత్యనారాయణ, చారిదస్తగిరి, చాంద్‌బాషా, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మాజీ మండలాధ్యక్షురాలు మృతి



చెన్నకృష్ణమ్మ మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్

పోరుమామిళ్ల : పోరుమామిళ్ల గిరినగర్‌కాలనీకి చెందిన మాజీ మండలాధ్యక్షురాలు జింకతోటి చెన్నకృష్ణమ్మ (67) ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె చికిత్స కొరకు కడప ఆసుపత్రికి వెళ్లగా అక్కడే గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఆమె మృతి వార్త తెలిసిన వెంటనే జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, ఎంపీటీసీ చెన్నరాయుడు, నాయకులు రాఘవ మృతదేహాన్ని సందర్శించి, నివాళి అర్పించారు.

దళిత భూ పోరాట సమితి కార్యవర్గం



ఎన్నికైన సభ్యులతో నాయకులు

కడప సెవెన్‌రోడ్స్: దళిత భూ సాధన పోరాట సమితి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. కడప నగరంలోని బసవతారకం లా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సమితి నూతన అధ్యక్షుడిగా పెద్దులపల్లె ఓబులపతిని ఎన్నుకున్నారు. అధికార ప్రతినిధిగా ఎదురూరు బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆర్ఎస్.రాజు, ప్రధాన కార్యదర్శిగా కొట్టం సుబ్బారావు, సహాయ కార్యదర్శిగా మల్లు నాగేంద్ర, సమాచార హక్కు చట్టం ప్రచార కార్యదర్శిగా పచ్చారం బాలు, గౌరవ అధ్యక్షుడిగా కుమార్, కార్యదర్శిగా చింతలకాయల మోహన్, న్యాయ సలహా కార్యదర్శిగా బాలసుబ్బయ్య, కార్యవర్గ సభ్యుల్లో పి.రెడ్డెయ్య, వెంకటసుబ్బయ్య, వెంకటరమణ, మాతంగి సుబ్బు, సుబ్బరాంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



మాట్లాడుతున్న మలేరియా అధికారి మురళీధర్

ప్రొద్దుటూరు క్రైం : బాలికలు వ్యక్తిగత శుభ్రతను పాటించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి మురళీధర్ తెలిపారు. పట్టణంలోని అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలోని బాలికల బీసీ హాస్టల్‌లో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కీటక జనిత వ్యాధుల గురించి విద్యార్థులకు వివరించారు. దోమల వల్ల వ్యాప్తి చెందు వ్యాధులు, విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మనోరాణి, యంపీ.సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నాన్ టీచింగ్ సంఘం ఎన్నిక ప్రశాంతం

కడప ఎడ్యుకేషన్: ఉమ్మడి కడప జిల్లా స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్(డీఈఓ ఆఫీస్) నాన్ టీచింగ్ జిల్లా సంఘం ఎన్నిక ఆదివారం జరిగింది. కడప డీఈఓ కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నికలో నాన్ టీచింగ్ స్టాఫ్ జిల్లా సంఘం ప్రెసిడెంట్‌గా మునెల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా సాయి ఫణీంద్ర, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాసులు, ట్రెజరర్‌గా ఎస్‌వి.భాను ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్‌లుగా ఎంవీ.క్రిష్ణారెడ్డి, ప్రవీణ్ కుమార్, సరస్వతి, సంధ్యారాణి, ఖలీద్, వెంకటహరి, సెక్రటరీలుగా మల్లికార్జునరెడ్డి, ఆనంద్ కుమార్, పీవీ.ప్రసాద్, జయసూర్య, శివ ప్రసాద్, సాయిచరణ్, ఉమెన్ సెక్రటరీగా మానస, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మహేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బాలికా సదన్, వసతి గృహాల సందర్శన

కడప కోటిరెడ్డిసర్కిల్: స్థానిక అక్కాయపల్లెలోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలికా సదన్, కొండాయపల్లెలోని శిశు గృహను మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ రమాకాంత్ సందర్శించారు. బాలికా సదన్‌లో వసతి సౌకర్యాలు, నిద్రించే హాల్, టాయిలెట్లు, వంట గదిని పరిశీలించారు. అలాగే సీసీ కెమెరాలు, రాత్రి వాచ్‌మెన్ గురించి ఆరాతీవారు. శిశుగృహలో ముగ్గురు అనాథ బాలురున్నట్లు గుర్తించారు. ఆయన ఆయా గృహాల నిర్వాహకులకు తగిన సూచనలు, సలహాలిచ్చారు.

కంచెలేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

కలసపాడు : గిద్దలూరురోడ్డులోని శ్రీకాంత్ హోటల్ వద్ద, సబ్‌స్టేషన్ వద్ద, పోరుమామిళ్ల రోడ్డులోని ఓ ప్రైవేటు ఆసుపత్రి వద్ద, మండల పరిషత్ కార్యాలయం రోడ్డు పక్కన, వినాయక నగర్‌కు వెళ్లే దారిలో, ఓ సెల్ టవర్ వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు కంచె లేక వాహన చోదకులు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నిత్యం గిద్దలూరు ప్రధాన రహదారిలో వందలాది వాహనాలు వస్తూపోతుంటాయి. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయం రోడ్డు పక్కన ప్రభుత్వ వైద్యశాల ఉంది. అక్కడికి రోగులు ఎక్కువ మంది వస్తుంటారు. కంచె లేకపోవడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి రహదారి పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణగా కంచెను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



కలసపాడులోని సెల్ టవర్ వద్ద కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్



ప్రభుత్వాసుపత్రి వద్ద కంచెలేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



గిద్దలూరురోడ్డులోని సబ్‌స్టేషన్ వద్ద కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్



శ్రీకాంత్ హోటల్ ఎదురుగా ఉన్న కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్